RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



కార్పొరేషన్ చైర్‌పర్సన్ల బాధ్యతల స్వీకరణ

2లో



ఆందోళన వద్దు..

ఆరోగ్యంగానే ఉన్నా: ఆర్ నారాయణమూర్తి

2లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :298 | గురువారం 18 జూలై 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

> వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆగస్టు 15లోగా మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చాం. ఈ హామీ అమలుచేస్తే ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని నిపుణులు చెప్పారు. రాహుల్ మాట ఇచ్చారంటే.. అది జరిగి తీరుతుందనే నమ్మకం ప్రజలకు కలిగించడం మా బాధ్యత. అందుకే ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయారు.
>
> **సీఎం రేవంత్ రెడ్డి**

## ఇంటింటికీ వెళ్లి చెప్పండి రుణమాఫీ చేశామని..

రూ.లక్ష వరకు ఉన్న రుణమాఫీ సొమ్ము రూ.7 వేల కోట్లు గురువారం(నేటి) సాయంత్రం 4 గంటలకు నేరుగా రైతుల రుణఖాతాల్లో జమ అవుతాయని.. ఈ విషయాన్ని ప్రతి ఓటరుకు కాంగ్రెస్ నేతలు సగర్వంగా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



# నేడు రూ.లక్ష రుణమాఫీ ₹

### ఊరూరా పండగలా సంబరాలు నిర్వహించండి

### 7 నెలల్లో సంక్షేమానికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం

### ప్రజల్లోకి దీన్ని తీసుకువెళ్లడంలో వెనకబడ్డాం

### పీసీసీ నేతలతో ప్రత్యేక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్,మనసాక్షి:** రూ.లక్ష వరకు ఉన్న రుణమాఫీ సొమ్ము రూ.7 వేల కోట్లు గురువారం(నేటి) సాయంత్రం 4 గంటలకు నేరుగా రైతుల రుణఖాతాల్లో జమ అవుతాయని.. ఈ విషయాన్ని ప్రతి ఓటరుకు కాంగ్రెస్ నేతలు సగర్వంగా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. "నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. ఈ నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీతో ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. ఈ విషయాన్ని పోలింగ్ బూత్‌స్థాయి వరకు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించండి. ఎక్కడికక్కడ పండగ వాతావరణంలో సంబరాలు జరపండి" అని ఆయన నిర్దేశించారు. "రైతులందర్నీ రుణ విముక్తులను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. కేసీఆర్‌లా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదు. చిత్తశుద్ధితో ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం.

దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదు. రాహుల్‌గాంధీ ఇచ్చిన గ్యారంటీ హామీని అమలు చేశామని పార్లమెంటులో ఎంపీలు ప్రస్తావించాలి. దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి. వ్యవసాయ విధానంలో తెలంగాణ

మిగతా 2లో



2లో

## ప్రాజెక్టులకు మరో రూ.11 వేల కోట్లు కావాలి

రాష్ట్రంలో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చేలా ప్రాజెక్టుల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

- నెలాఖరులో సదర్మాట్, ఆగస్టు 15న రాజీవ్‌గాంధీ కాలువ ప్రారంభం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై 20న ఢిల్లీకి అధికారులు
- నీటి పారుదల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



2లో

## రుణమాఫీకి ఇన్ని షరతులా?

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీకి ఎగనామం పెట్టేందుకే ప్రభుత్వం ఇన్ని రకాల షరతులు పెట్టిందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను చూస్తేనే..

- ఎగనామానికే ఈ ఎత్తులు
- పాస్‌బుక్‌నే ప్రామాణికంగా తీసుకోవాలి
- భారాస సీనియర్ నేత హరీశ్‌రావు మండిపాటు
- హామీలన్నీ అమలుచేస్తే రాజీనామాకు సిద్ధమని స్పష్టీకరణ

### మహారాష్ట్రలోని గడ్చిరోలిలో

## భారీ ఎన్‌కౌంటర్



2లో

ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి

## దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ సంచలన ప్రకటన

భర్తకు విడాకులు ఇస్తూ ఇన్‌స్టా వేదికగా ట్రిపుల్ తల్లాక్



2లో



## ప్రైవేటు 'కోటా'పై దుమారం..

### కర్ణాటక ప్రభుత్వం వెనకడుగు!

**కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై పరిశ్రమవర్గాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో బిల్లును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం.**

బెంగళూరు:,మనసాక్షి: కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో గ్రూప్ సీ, డీ గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై ప్రభుత్వం వెనకడుగు వేసింది. పరిశ్రమవర్గాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో బిల్లును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. దీనిపై రానున్న రోజుల్లో సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.కన్నడవాసుల కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కర్ణాటక డిఫెన్స్ ఫోరమ్ అధ్యక్షుడు టీఏ నారాయణ గౌడ అభినందించినట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంతకుముందు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో కన్నడవాసులకు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయని, దీన్ని సరిదిద్దాలనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే కార్మిక మంత్రిత్వశాఖ స్పష్టత ఇచ్చింది. ప్రైవేటు సంస్థల్లో నాన్ మేనేజ్‌మెంట్ కోటాలో 70 శాతం, మేనేజ్‌మెంట్ కోటాలో 50 శాతం పోస్టులను మాత్రమే కన్నడిగులకు కేటాయించాలని తాము చెప్పినట్లు వెల్లడించింది.

## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు



**హైదరాబాద్,మనసాక్షి:** రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి -ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

మనసాక్షి
తెలంగాణ
2
epaper.manasakshi.in | హైదరాబాద్ | గురువారం 18 జులై 2024

# కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ల బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్: రాష్ట్రంలోని నాలుగు కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద సికింద్రాబాద్‌లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పద్మావతిరెడ్డి, వినోద్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మధుయాస్కి, షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు, అధికారులు శారదకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్‌గా నాయుడు సత్యనారాయణగౌడ్ బాధ్యతలు చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఆ సంస్థ ఎండీ శైలజారామయ్యర్‌తోపాటు పలువురు నేతలు ఆయన్ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాసబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమభవన్‌లో రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ముదిరాజ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు మెట్టు సాయికుమార్, చల్లా నరసింహారెడ్డి, ఫహీం ఖురేషి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అదే సంక్షేమ భవన్‌లో రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్‌గా జెరిపేటి జైపాల్ బాధ్యతలు తీసుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు రూ.లక్ష రుణమాఫీ




నమూనాను దేశం అనుసరించేలా ఉండాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు. గోరంత చేసి, కొండంత ప్రచారం చేసుకుంటున్న మోదీచేసిన పనులు చెప్పుకోవడంలో, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో వెనకబడి ఉన్నామని కాంగ్రెస్ నేతలతో రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గోరంత చేస్తే కొండంత ప్రచారం చేసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 నెలల స్వల్పకాలంలో సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యామని ఆయన చెప్పారు. ఇందులో పార్టీ వైఫల్యంతో పాటు ప్రభుత్వ వైఫల్యమూ ఉందన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో పీసీసీ నేతలతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పార్టీ నేతలు మధుయాస్కీ, జీవన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ నేతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం అంతర్గతంగా నేతలకు పలు విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేస్తున్నామన్న విషయానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ మూడు రోజులూ రాష్ట్రమంతటా పండగ వాతావరణం కన్పించాలని, అంతటా దీనిపైనే చర్చ జరగాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. రైతు వేదికలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో బాణసంచా కాల్చాలని, బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలని నిర్దేశించారు. ఎమ్మెల్యేలు, ఇటీవలి అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 2004లో ఏకకాలంలో రుణమాఫీ చేశారని.. ఆ తర్వాత ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మాత్రమే చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంత గుర్తింపు వచ్చిందో రుణమాఫీకి అంతేస్థాయిలో ప్రజల్లో ఆదరణ వస్తుందన్నారు. కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఇతర పదవులు ఇచ్చింది పనిచేయడానికేనని.. ఎవరూ ఇంట్లో కూర్చోవద్దని సీఎం సూచించారు..రూపాయి.. రూపాయి పోగుచేసి రుణమాఫీ: భటిరుణమాఫీ అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పోగుచేసి ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. రేషన్‌కార్డులు లేని సుమారు ఆరు లక్షల మంది సహా అన్ని రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి.. తలెత్తుకొని ప్రచారం చేయాలని నేతలకు సూచించారు. గతంలో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీని నాలుగు దఫాలుగా పూర్తిచేసిందని, రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రూ.రెండు లక్షల వరకూ రుణమాఫీని నెలల వ్యవధిలోనే అమలు చేస్తోందని ఆయన చెప్పారు. హామీలు అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో అనుకున్నంతగా ప్రచారం జరగడం లేదన్నారు.

పలువురి గైర్హాజరుపై సీఎం ఆగ్రహం

కీలకమైన పీసీసీ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్లు హాజరు కాకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 57 మంది శాసనసభ్యులు మాత్రమే హాజరయ్యారు. సమావేశానికి రాని ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్ల జాబితాను గురువారంలోగా తనకివ్వాలని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు

టి.కుమార్‌రావుకు సూచించారు.

సమావేశం అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్,

అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్, గౌరీ సతీశ్ తదితరులు ప్రజాభవన్ ఆవరణలో సీఎం, ఉప ముఖ్యమంత్రిల ఫొటోలున్న ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

# ప్రాజెక్టులకు మరో రూ.11 వేల కోట్లు కావాలి

హైదరాబాద్: రాష్ట్రంలో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చేలా ప్రాజెక్టుల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అదనంగా మరో రూ.11 వేల కోట్లు కేటాయించాలని ఆర్థిక శాఖను కోరనున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో వివిధ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, భీమా, నారాయణపేట-కొడంగల్, అచ్చంపేట, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ-2, చిన్న కాళేశ్వరం, శ్రీపాద, లోయర్ పెన్‌గంగ తదితర ప్రాజెక్టుల నిర్మాణం, పురోగతిపై చర్చించారు. జులై నెలాఖరు నాటికి నిర్మల్ జిల్లా సదర్మాట్, ఆగస్టు 15న రాజీవ్‌గాంధీ కెనాల్(సీతారామ ప్రాజెక్టు)ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని ప్రకటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు. త్వరలోనే నీటి పారుదల శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపడుతామన్నారు.

ఈ ఏడాదిలో 6.5 లక్షల ఎకరాల ఆయకట్టు

"ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.10-11 వేల కోట్ల ఖర్చుతో కొత్తగా 6.5 లక్షల ఎకరాల ఆయకట్టును తీసుకువస్తాం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ ఇచ్చిన హామీల అమలుకు కోయిలసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతలు, ఇతర ప్రాజెక్టులను సకాలంలో వంద శాతం పూర్తిచేయడంపై చర్చించాం. మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులతో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలోని చిన్న కాళేశ్వరం, మోదికుంట, లోయర్ పెన్‌గంగా, చనాఖా-కోర్టా, శ్రీపాద ఎల్లంపల్లి, జేసీఆర్‌డీఎల్ఐఎస్‌ల పూర్తికి రూ.8 వేల కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేశారు. 2025 డిసెంబరు నాటికి అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు అదనంగా మరో రూ.11 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించాలని ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపిస్తాం. డ్యాం సేఫ్టీ అథారిటీతో చర్చలు

దిల్లీలో ఈ నెల 20న నీటి పారుదల శాఖ సలహాదారు, ముఖ్యకార్యదర్శి, నిపుణుల కమిటీ సభ్యులు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) ఛైర్మన్‌తో సమావేశం కానున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, ఆనకట్టల భద్రతపై ఆ సమావేశంలో చర్చించిన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఆయా బ్యారేజీలపై తీసుకున్న చర్యలు, పెండింగ్ అంశాలపై చర్చిస్తాం.గత ప్రభుత్వ అప్పులకే రూ.18 వేల కోట్లు

మధ్యంతర బడ్జెట్‌లో రూ.28 వేల కోట్లు కేటాయించగా అందులో రూ.18 వేల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే పోతున్నాయి. ఉద్యోగుల వేతనాలు, పింఛన్లకు మరో రూ.2 వేల కోట్లు ఖర్చు అవుతున్నాయి. అందుకే తక్కువ ఖర్చుతో నాణ్యమైన పనులను సకాలంలో పూర్తిచేసి ఎక్కువ ఆయకట్టుకు నీరందించేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రాజెక్టుల పురోగతిని ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించాం. నిర్మాణాలు తుదిదశకు చేరుకున్న ప్రాజెక్టులు ఏ కేటగిరీ కింద, తర్వాతి దశలోనివి బీ, సీ కేటగిరీల్లో ఉన్నాయి. ఏ కేటగిరీలో రూ.240.66 కోట్లతో 47,882 ఎకరాలు, బీ, సీ కేటగిరీల్లో రూ.7500 కోట్ల అంచనాతో 5,84,770 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురానున్నాం' అని ఉత్తమ్ విలేకరులకు వివరించారు. ఈ సమీక్షలో నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.. ఆరోగ్యంగానే ఉన్నా



హైదరాబాద్: ఆరోగ్యంగానే ఉన్నానని నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి తెలిపారు. తన ఆరోగ్యం విషయంలో అభిమానులు ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నానని, దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నట్టు చెప్పారు. పూర్తిగా కోలుకున్న తర్వాత అన్ని వివరాలు వెల్లడిస్తానని నారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణమూర్తికి ఏమైందంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.

# రుణమాఫీకి ఇన్ని షరతులా?



హైదరాబాద్: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీకి ఎగనామం పెట్టేందుకే ప్రభుత్వం ఇన్ని రకాల షరతులు పెట్టిందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను చూస్తేనే.. రైతుల కష్టాలను తీర్చడం కంటే వారిని వడబోసే కార్యక్రమంపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందనేది అర్థమవుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. రుణమాఫీ నిబంధనలు సరళీకరించాలని, రుణం తీసుకున్న ప్రతి రైతుకూ మాఫీని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన 13 హామీలు సహా రుణమాఫీని కూడా ఆగస్టు 15లోగా అమలుచేస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న తన మాటకు కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టంచేశారు. అసెంబ్లీ మీడియా హాలులో మంగళవారం ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు సంజయ్, ప్రశాంత్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, వివేకానంద, చింతా ప్రభాకర్‌లతో కలిసి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు."ఎన్నికల ముందు కుటుంబానికి ఒక్కరికే రుణమాఫీ చేస్తామని, రేషన్‌కార్డు ఉన్న వాళ్లకే అని చెబితే సరిపోయేది కదా! ఆ రోజు అందరికీ రుణమాఫీ అని చెప్పి.. ఇప్పుడేమో కుటుంబానికి ఒక్కరికే అంటున్నారు. ఇదెక్కడి పద్ధతి? బ్యాంకులు పాస్‌బుక్‌లు చూసి రుణమిచ్చాయి గానీ... రేషన్‌కార్డులు చూసి ఇవ్వలేదు. చాలా కుటుంబాల్లో ఆస్తులు పంచుకున్నారుగానీ, రేషన్‌కార్డు మాత్రం ఒక్కటే ఉంది. అనేకమంది కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని 7 నెలలు దాటినా ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పాస్‌బుక్‌నే ప్రామాణికంగా తీసుకోవాలి. పీఎం కిసాన్ డేటాను పరిగణనలోకి తీసుకుంటే 60 శాతం మంది రైతులు రుణమాఫీకి దూరమవుతారు. రూ.2 లక్షలకు పైగా అప్పున్న రైతులు.. దాన్ని కడితేనే రుణమాఫీ చేస్తామంటున్నారు.

అంటే అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకో అన్నట్లుంది. ఈ పథకాన్ని స్వల్పకాలిక పంట రుణాలకు వర్తింపజేస్తుండటంతో బత్తాయి, మామిడి తోటలు, పామాయిల్ వంటి రైతులకు వర్తించదు. పంట తీవ్రంగా నష్టపోయినప్పుడు రుణాలను రీషెడ్యూల్ చేస్తారు. వారికి మాఫీ లేదని చెప్పడం దుర్మార్గం. గ్రూపుగా పంటలు వేసిన వారికి కూడా పథకం వర్తింపజేయకపోవడం అన్యాయం. డిసెంబరు 12, 2018 కంటే ముందు తీసుకున్న అప్పులను కూడా మాఫీ చేయాలి. ప్రభుత్వం రుణమాఫీ షరతులను విరమించుకోకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# భారీ ఎన్‌కౌంటర్

**గడ్చిరోలి:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ

ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12మంది మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఏకే-47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు

ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఈ కాల్పుల్లో ఒక జవాన్‌కు బుల్లెట్ గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం నాగ్‌పుర్‌కు తరలించారు.

# దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ సంచలన ప్రకటన



**దుబాయ్:** దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ (30) ఓ సంచలన ప్రకటన చేసింది. ఇన్‌స్టాగ్రామ్ మాధ్యమం ద్వారా తన భర్త షేక్ మనా బిన్ హమమ్మద్ బిన్ రషీద్ బిన్ మనా అల్ మక్తూమ్‌కి (30) విడాకులు ఇచ్చింది. ఇస్లాం మతం ప్రకారం.. ట్రిపుల్ తలాక్‌తో విడాకులు ఇస్తున్నట్లు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టింది. అంతేకాదు.. తాను విడాకులు ఇవ్వడానికి గల కారణం ఏంటో కూడా ఆ పోస్టులోనే రివీల్ చేసింది. ఇతర సహచరులతో బిజీగా ఉన్నారు కాబట్టి, ఈ విడాకులు ప్రకటిస్తున్నానని ఆమె బాంబ్ పేల్చింది. ప్రియమైన భర్త.. మీరు ఇతర సహచరులతో ఎక్కువ కాలం గడుపుతున్నారు. కాబట్టి.. మీకు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా (ట్రిపుల్ తలాక్. ఇకపై మీరు జాగ్రత్తగా ఉండండి.. ఇట్లు మీ మాజీ భార్య' అంటూ షేఖా మహ్రా ఆ ఇన్‌స్టా పోస్టులో రాసుకొచ్చింది. వీళ్లిద్దరు విడిపోతున్నారని గత కొన్ని రోజుల నుంచే పుకార్లు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా.. తన కూతురితో ఓ ఫోటో పోస్టు చేసి, 'ఇద్దరం మాత్రమే' అంటూ క్యాప్షన్ పెట్టినప్పుడు ఆ రూమర్లు ఊపందుకున్నాయి. ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకోవడంతో పాటు తమతమ ఫోటోలు కూడా డిలీట్ చేశారు. ఇప్పుడా రూమర్లను నిజం చేస్తూ.. మహ్రా విడాకులు ప్రకటించింది. దిలావుండగా.. దుబాయ్‌లో ప్రముఖ

వ్యాపారవేత్త అయిన షేక్ మనా బిన్ మహమ్మద్‌తో షేఖా మహ్రాకు గతేడాది మే నెలలో వివాహం జరిగింది. వీళ్లు పెళ్లి చేసుకున్న రెండు నెలల తర్వాత.. ఈ జంటకి ఓ పండంటి కుమార్తె పుట్టింది. బిడ్డ పుట్టినప్పుడు.. ఇది తమ జీవితంలో ఎంతో అద్భుతమైన క్షణాలు అంటూ సోషల్ మీడియాలో తమ భావోద్వేగాలను కూడా పంచుకున్నారు. ఇంతలోనే ఏమైందో ఏమో తెలీదు కానీ.. వీళ్లిద్దరి మధ్య దూరం పెరగడం, అది విడాకుల దాకా రావడం జరిగింది. కాగా.. షేఖా మహరా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి, దుబాయ్ పాలకుడి కుమార్తె. యూఏఈలోని డిజైనర్లు, మహిళల హక్కుల కోసం పోరాడే ధీర వనిత.

# ఉద్యోగాల పేరుతో టోకరా

## ఖమ్మం జిల్లా వాసి అరెస్ట్

**హైదరాబాద్:** మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తిని దారుణంగా మోసం చేశారు సైబర్ క్రైమ్ నిందితుడు. బాధితుడి వద్ద నుంచి ఏకంగా 5.7 లక్షలు కాజేశారు. ఈ కేసులో ఒకరిని అరెస్ట్ చేయగా.. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు జగదీష్ హైదరాబాద్‌లో నివాసముంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే, ఇంతలో గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేసి ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ఉద్యోగం ఉందని.. పనితీరు నచ్చితే మల్టీనేషన్ కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామంటూ నమ్మబలికారు. అది నమ్మిన బాధితుడు.. అతను చెప్పిన ప్రతీది చేశాడు. అలా మొత్తం రూ. రూ. 5,73,208 నిందితులకు సమర్పించుకున్నాడు. చివరకు తాను మోసపోయినట్లు గ్రహించి.. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు బిందె పవన్ కళ్యాణ్ ఖమ్మం జిల్లాలోని ఇల్లందు వాసిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతనిపై కేసులు నమోదు చేశారు. నిందితుడు గతంలో ఇంటర్నెట్ కేఫ్ నడిపేవాడని.. డబ్బును సంపాదించే ఉద్దేశంతో చెడుమార్గంలో నడిచాడని పోలీసులు వివరించారు. ఈ క్రమంలోనే 'టీక్యూఆర్ కంపెనీ' పేరుతో ప్రజలకు ఫోన్ చేసి.. ఉద్యోగం పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# గేట్ వాల్ లో గేదె పడి మృతి

**నేలకొండపల్లి, జులై 17 మన సాక్షి:**

ప్రమాదవశాత్తు గేట్ వాల్ లో పడి గేదె మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం కు బాధిత రైతు పాలకుర్తి ముత్తయ్య కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గేదె రోజు మాదిరిగా బుధవారం మేతకు వెళ్తుండుగా, గ్రామ శివారు లో మిషన్ భగీరథ కు చెందిన గేట్ వాల్ లో ప్రమాదవశాత్తు పడిపోయింది. బయటకు లేవలేక అక్కడిక్కడే మృతి చెందింది. మిషన్ భగీరథ గేట్ వాల్ పై మూత వేయకపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. దాదాపు రూ.60 వేల విలువైన గేదె మృతి చెందినందున్న రైతును ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. అదే విధంగా మిషన భగీరథ గేట్ వాల్స్ వద్ద పైన మూతలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు -చర్యలు తీసుకోవాలన్నారు.

# తొలి ఏకాదశి ప్రత్యేక పూజాలు

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, జులై 17 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వెంకటగిరి వెంకటేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణమా చార్యుల ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకట గిరి వెంకటేశ్వర్ల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆ భగవంతుని కృప ప్రజలందరిపై ఉండి అష్టశ్వర్యాలతో ఆరోగ్య వంతంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

# శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ

**కూకట్పల్లి,జూలై 17,మన సాక్షి**



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి నూతన కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సభ్యులకు కూన సత్యం గౌడ్ చైర్మన్ గుంజరి సత్యనారాయణ ముదిరాజ్, ఎం.కృష్ణా రెడ్డి, కె.గోపాలకృష్ణ, మాలెంపాటి సురేష్, ఎన్.శ్రీనివాస రెడ్డి, సదా మహేష్, జి.లహరి, బొడ్డ వెంకట మహాలక్ష్మి సభ్యులుగా నూతన కమిటీ నియామకపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావూరి ప్రసాద్,కొడాలి రవి,రాజీ రెడ్డి,వెంకటేష్,దగ్గిపాటి,వాసు,రామకోటేశ్వర రావు,శ్రీనివాస్ రావు,రాజేందర్ ప్రసాద్,వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు..

# తొలి ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమం

**సికింద్రాబాద్,జూలై 17, మనసాక్షి**



:తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సికింద్రాబాద్ తుకారం గేట్ లోని పహాడి హనుమాన్ దేవాలయంలో ఈ పాండురంగ స్వామి సమేత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సందర్భంగా ఆలయం అర్చకులు వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం నిర్వహించి అనంతరం స్వామివారికి,అమ్మవారికి నూతన వస్త్రాలతో అలంకరించారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు పంచిపెట్టారు.

# నెహ్రూనగర్ లో ఘనంగా పీర్ల పండగ సంబరాలు

**శేరిలింగంపల్లి( జులై 17)మన సాక్షి**



శేర్లింగంపల్లి నెహ్రూనగర్ కాలనీలో ఘనంగా పీర్ల పండగ సంబరాలు జరుపుకున్నారు .కుల మతాల అతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం పీర్ల పండుగ త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను తొమ్మిది రోజులపాటు జరుపుకుంటున్నారు. ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీర్లను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా జలీల్ అంకుష్ చాంద్ పాషా పీర్లను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి పీర్లను బయటకు తీసినప్పుడు ముందుగా జలీల్ ను బయటికి తీస్తారు. ఆ తరువాత పీర్లను మేకపోతులు, గొర్రెపోతులను, బలి ఇచ్చిన తరువాత జలీల్ పాషా పీర్లను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దుకి ముందు ఉన్న అగ్నిగుండంలో పీర్లను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. గుండంలో దొరికిన ఆ తరువాత గుండం చుట్టూ దూల ఆటలు ఆడి కాలనీలోకి తిప్పుతారు. ఈ యొక్క కార్యక్రమంలో మహమ్మద్ రషీద్ మియా మహమ్మద్ అక్బర్ మహమ్మద్ నసీర్ రఫీక్ రషీద్ ఖైరైత్ షబీర్ పాషా తదితరులు పాల్గొనడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**చింతపల్లి,జులై 17 మన సాక్షిబీ**



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండలం కేంద్రంలో గల సాయి మందిర%శీ% తో పాటు పలు గ్రామాలలోని శివాలయాలు, వింజమూరు గ్రామ శివారులో గల హరిహర శ్రీ వెంకటేశ్వర క్షేత్రఓ మాల్ వెంకటేశ్వర నగర్ లో ని గుట్టపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పాత మాల్ నల్లవెల్లి, గుట్టపైకి వేలాది మంది భక్తులు ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక స్వామివారి దర్శనం కోసం బయలుదేరి వెళ్లారు. తొలి ఏకాదశి కావడం తో వివిధ ప్రాంతాలకు వెళ్లినటువంటి మహిళల ఆయాగ్రామాల సమీపంలో ఉన్న గుట్టల పైకి వెళ్లి తొలి ఏకాదశి సందర్భంగా దైవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ముఖ్యనాయకులు, పలు గ్రామాల ప్రజలు స్వామివారి దర్శ కోసం బార్లు తీరారు. ఈ సందర్భంగా పెద్ద పండితులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండగ సాయన్న జయంతి

**కుల్కచర్ల, జూలై 17,మన సాక్షి:**



నిజం రాజులకు, పెత్తందారు వ్యవస్థను సమ న్యాయం కోసం పోరాడిన రాబిన్ హుడ్ పండుగ సాయన్న బహుజన నాయకుడు అని కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి ఎస్ ఆంజనేయులు అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో తెలంగాణ రాబిన్ హుడ్ పేరుగాంచిన బహుజన నాయకుడు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ మరియు జయంతి సందర్భంగా పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహబూబ్నగర్ జిల్లా నవపేట్ మండలం మెరుగోనిపల్లి గ్రామంలో దాదాపు 1962 - 1900 మధ్యకాలంలో 38 సంవత్సరాల వయసులోని బహుజన కోసం కొట్లాడిన నాయకుడు పండగ సాయన్న అని గుర్తు చేశారు. ఆనాటి భూస్వాములు నిజం నియంతత్వ పాలనను అంతం చేయాలని కంకణ బద్ధుడై దొరల భూస్వాముల గోదాములపై దాడి చేసి పేద ప్రజలకు ఆస్తులని పంచి పెట్టిన ఘనుడు అని శ్లాసించారు. కొంతమంది భూస్వాములు పండగ సాయన్న ను హత్య చేయలని కుట్ర పన్నడం జరిగింది. వనపర్తి రాణి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడింది. "చంపండి లేదా వదిలిపెట్టలని" అని అనగా కొంతమంది పెత్తందారులు పండుగ సాయన్న హత్య చేసి తల మండపం మేలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది



# ఆనంద్ బాగ్ గరుడ ఆళ్వార్ కి వెండి కవచం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 17 మనసాక్షి**

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని గరుడ ఆళ్వార్ కి మల్కాజిగిరి లోని వసంతపురి వాస్తవ్యులు వెంకట సుబ్రమణ్యం 3 కిలోల 900 గ్రాముల వెండి కవచం చేయించారు. శ్రీవారి అభిషేక సేవ అనంతరం, భక్తుడు సమర్పించిన వెండి కవచాన్ని గరుడ ఆళ్వార్ వారికి అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. అనంతరం ఆ భక్తునికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించామని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మ హత్య

**ధర్మారం,జులై,17, మన సాక్షి ప్రతినిధి**

పెద్దపల్లి ధర్మారం మండలంలోని దొంగ తుర్తి ఈ రోజు ఉదయం అందాజా 11 గంటల ప్రాంతంలో డొంగతుర్తి గ్రామానికి చెందిన కారపూరి రాజ్ కుమార్, 20 సం అను వ్యక్తి మద్యానికి సిగరెట్లు కి తాగడానికి బానిస అయినాడు. ఇదే క్రమంలో అతడి తండ్రి/ఫిర్యాది అయిన మొగిలి తన కొడుకు నీ మందలించినాడు. ఇలా చెడు అలవాట్లు మాను అని అన్నందుకు రాజు కుమార్ .తన జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో స్లాబ్ కి గల కొక్కేనికి ఉరి వేసుకుని .ఆత్మహత్య చేసుకున్నాడు .అని అతని తండ్రి మొగిలి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి నట్టు ఎస్ఐ. శీలం లక్ష్మణ్ తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి...!

**మిర్యాలగూడ టౌన్,జూలై 17, మన సాక్షి:**



మిర్యాలగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సిఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం... గత కొన్ని రోజులుగా మిర్యాలగూడ బస్టాండ్,హనుమాన్ పేట ఫ్లైఓవర్, ప్రకాష్ నగర్ లో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. మంగళవారం రోజున అస్వస్థతకు గురికాగా అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చేర్పించారు.బుధవారం ఉదయం 9 సమయంలో వ్యక్తి చనిపోయాడని పేర్కొన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు సెల్ 8712670150, 8186865497 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా ఆర్డీవో పూజలు



**మిర్యాలగూడ ,జులై 17, మన సాక్షి :**

తొలి ఏకాదశి సందర్భంగా రెడ్డి కాలనీ కోదండ రామాలయానికి ఆర్డీవో శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తం రెడ్డి ఆలయ కోశాధికారి పుట్ట దయాకర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.



# మత సామరస్యానికి ప్రతీక... మొహరం..! ధర్మం కోసం త్యాగం ... మొహర్రం...

**కంగ్టి, జూలై 17, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్, ఘనపూర్, ముర్కుంజాల్, జంమ్గి కే, జంమ్గి బి, బాన్సువాడ, కంగ్టి,దెగుల్ వాడి , నాగూర్ కే,అన్ని గ్రామాల్లో ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు తడ్కల్ బీబీఫాతిమ,ఫిర్ల గ్రామంలో ఊరేగింపు చేశారు. బుధవారం నిర్వహించారు.హిందూ ముస్లింలు కలిసి మెలిసి జరుపుకునే పండుగలలో " మొహర్రం " (పీర్ల) పండుగ ముందు వరుసలోనే ఉంటుంది. ముస్లిం సోదరులు కంటే చాలాచోట్ల హిందువులే భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఈ పండుగ జరుపుకుంటారు. హుసేన్ హుస్సేన్ త్యాగమే మొహర్రం అని అంటారు.మలీదా, షర్బత్, రోట్ ,చోంగె,జిలేబీ,బూందీ, కొబ్బరి, దట్టీలు, పిర్లకు ప్రసాదంగా సమర్పిస్తారు.
కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన హస్సేన్ ,హుస్సేన్ , సోదరుల సంస్మరణార్థం ముస్లింలలో ఒక వర్గం ప్రజలు 10 రోజులు నిరసన దినాలుగా పాటిస్తారు. నల్ల బట్టలు ధరించి ఆ సోదరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ బాధపడుతుంటారు.

**" తడ్కల్ లో షర్బత్ "**

తడ్కల్ ముస్లిం యువజన సంఘాల సభ్యులు ఇమామ్ హస్సేన్, హుస్సేన్ త్యాగాలకు స్మరించుకుంటూ భక్తులకు షర్బత్ పంచి పెట్టారు. అనంతరం ప్రతి ఒక్కరికి మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**" ఆకట్టుకున్న అసైదుల ఆటలు "**

పీర్ల పండుగ సందర్భంగా యువకులు ఆడీన అసైదుల ఆటలు అకట్టుకున్నాయి. కాళ్లకు గజ్జలు కట్టు కొని అసైదుల దుంకుతో పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలు సైతం ఆశన్న ఉషన్నలాట ఆడుతూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు , పిల్లలు తదితరులు ఉన్నారు.

# 18న రుణమాఫీ సంబరాలు.

**పెద్దపల్లి, జూలై -17: మన సాక్షి ( ప్రతినిధి**

లక్ష లోపు రుణాలు మాఫీ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికలలో జూలై 18న రుణ మాఫీ సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 18న గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రిచే రుణమాఫీ ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించి, రైతు వేదికలలో హాజరైన రైతులతో దృశ్య మాధ్యమం ద్వారా ముఖా ముఖి మాట్లాడనున్నారని, జిల్లాలో దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికల ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చనీ తెలిపారు.

# రైతు రాజ్యమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

**- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**

**అందోలు, జూలై 17,మనసాక్షి :**

గత పది సంవత్సరాల కాలంలో రైతులకు ఏలాంటి రుణమాఫి చెయ్యని పాలకుల నిర్లక్ష్యం కారణంగా మోస పోయిన రైతులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ సర్కారు తీసుకువచ్చిన రైతు రుణమాఫి రైతుల పాలిట గొప్ప వరంగా మారిందని యువజన కాంగ్రేస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు మరోసారి రైతు సర్కారు అని నిరూపించుకుందన్నారు. గురువారం 18 నుండే రేవంత్ సర్కారు తీసుకున్న రైతు రుణ మాఫి నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. 18 న రూ.లక్ష రైతు రుణమాఫి కోసం రూ.7 వేల కోట్లను చెల్లించనుందన్నారు. అనంతరం రూ.లక్ష యాభై వేల రూపాయలు రుణమాఫి, రూ. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫి పూర్తి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నేరవేరుస్తున్నారన్నారు.గురువారం సాయంత్రం 4 గంటలకు రైతు వేధికల వద్ద జరిగే కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

# 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి

**రాజేంద్రనగర్ జూలై 17,మనసాక్షి :**



బండ్లగూడ జాగీర్ మున్సి పల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సి పల్ కార్పొరేషన్ 17వ డివిజన్ షిరిడి సాయిబాబా నగర్ కాలనీకి సంబంధించిన పలు అభివృద్ధి పనులు 90శాతం పూర్తి రావడంతో కాలనీవాసులు మేయర్ లతాప్రేమ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... డివిజన్ లో ఇంకా మిగిలిపోయినటువంటి చిన్న, చిన్న పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. డివిజన్ లలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్పొరేషన్ లో దశల వారీగా అభివృద్ధి పనులను చేపడతూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. కాలనీ వాసులు తమపై చూయించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది?... అధికారులదా! కాంట్రాక్టర్లదా?




**ప్రాణాలు పోతున్నా...పట్టించుకోరా..!**

**ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఉండవా?**

**మహబూబాబాద్ జిల్లా జూలై 17 మన సాక్షి**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం, నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాలమీదుగా గల ఖమ్మం-వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. గ్రామాల శివారులో ఎక్కడ చూసినా రోడ్డు కటింగ్ చేసి వదిలివేయడంతో ప్రమాదకరంగా మారి రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. దంతాలపల్లి బొడ్లాడ క్రాస్ రోడ్ , మాటేడు, పత్తేపురం,వంతడుపుల ,పెద్దనాగారం గ్రామాల శివారుల్లో మరియు మరిపెడ మున్సిపాల్ పరిధిలోరోడ్డు ఎత్తు పల్లాలుగా కావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి నిర్మాణ పనుల ప్యాచ్ వర్క్ నిర్వహించాల్సిన కాంట్రాక్టర్లు గాని ,సంభందిత ఆర్ అండ్ బి అధికారులుగానీ పట్టించుకున్న పరిస్థితి లేదు.ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న సంబంధిత అధికారులు, పట్టించుకోకపోవడం గమనార్హం స్పందించి మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ !

ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ వెళుతున్న కారణంగా కాంగ్రెస్ మెల్లగా పట్టాలకు ఎక్కుతోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోంది. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీని ఎట్టకేలకు పట్టాలకు ఎక్కిస్తున్నారు. అలాగే మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్గ శతృత్వం లేకుండా మంత్రులంతా కలసి నడుస్తున్నారు. అభివృద్ది సంక్షేమం సమపాళ్లుగా ముందుకు సాగుతున్నారు. రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలకు నేడు ఖాతాల్లో జమ కానున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమామీ నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురుదాడి తో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్మలకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం. పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడిం చారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ ..ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొంది. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని

డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ లాగా డంబాచారాలకు పోవడం లేదు. అదేపనిగా ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ ÷–రమంలో బిఆర్ఎస్ డొల్ల బయటపడడంతో ఎ మ్మెల్యేలు కూడా ఇక పార్టీలో ఉండి లాభం లేదన్న రీతిలొఓ ఆలోచన చేస్తున్నారు. అందుకే బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఒకకొక్కరుగా అధికార కాంగ్రెస్‌లోకి జారుకుంటున్నారు. దీంతో ఆ పార్టీ తట్టుకోలేక పోతున్నది. ఉన్న నలుగురు రాజ్యసభ ఎంపిలను కూడా బిజెపికి అప్పగించే పనిలో బిఆర్ఎస్ ఉన్నట్లు వార్తలు గుప్పుమంటు న్నాయి. అవసరాల కోసం బిఆర్ఎస్ ఏమైనా చేస్తుందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ చేరికలతో కళకళలాడుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా పార్టీకి ఎనలేని జోష్ వచ్చింది.. మునుపటిలా కొట్లాటల్లేవ్.. నేతలంతా ఒక్కటై కలిసిమెలిసి.. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్‌ను,బిఆర్ఎస్‌ను ఎదగకుండా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్‌కు చెందిన కీలక నేతలను,ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ ముందుకెళ్తున్నారు. అయితే చేరికలతో జగిత్యాల నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కొంత బెట్టుసరి ప్రదర్శించారు. నిజంగానే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకోబోతున్నారనే ప్రచారం సాగింది.

## ఆగస్టు13 మంత్రి సీతక్క ఇంటి ముందు నిరాహారదీక్ష చేస్తా

**డాక్టర్ జాడి రామరాజు నేత**

**మంగపేట జూలై 17, మన సాక్షి ప్రతినిధి**



మండల కేంద్రం లో తన నివాసంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ, మహిళా శిశు సంక్షమా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పట్టించు కోకుండా మైదానప్రాంత అభివృద్ధికె ప్రాధాన్యత ఇస్తూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి అడ్డుకోవడమే లక్ష్యాంగా మంత్రి వ్యవరిస్తున్నాదాని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జాడి రామరాజునేత అన్నారు. ఆగస్ట్ 13 వ రోజున ఎమ్మెల్యే హౌస్ ఆఫీస్ ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని కేసులు పెట్టినప్పటి కూడా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా బస్ డిపో మరియు రెవెన్యూ డివిజన్ ఇంప్లిమెంటేషన్ కోసం నిరాహార దీక్ష చేస్తానని అన్నారు. .

## ఉచిత వైద్య శిబిరం

**ధర్మారం, జులై,17, మన సాక్షి (ప్రతినిధి )**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లో. ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత .ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పత్తిపాక .కొత్తూరు. గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో పత్తిపాక గ్రామంలోని ప్రజలకు బిపి షుగర్, టీబీ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో 56 మందికి గాను నలుగురికి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించి ఆయా వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది.మరియు కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి. అందులో 59 మందికి పరీక్షించి ఆరుగురికి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించి ఆయా వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని నిల్వ ఉన్న నీటి, నిల్వలను తొలగించి అబేటు స్ప్రే చేయడం జరిగినది. మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి, ఎవరికైనా జ్వరాలు వచ్చినచో నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య కేంద్రంనకు, వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొని ఆయా వ్యాధులకు ,తగిన మందులు ఇవ్వబడును అని తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యాపారి ఆత్మహత్య

**లక్షెట్టిపేట్ జూలై 17 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో శేశోద్యల ప్రతాప్ సింగ్ అనే (55)సంవత్సరాల వ్యాపారి తన దుకాణంలో మంగళవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతుడు తన భార్యతో కలిసి బొల్ల దుకాణం నిర్వహిస్తున్నాడు.గత కొంత కాలంగా వ్యాపారం సరిగ్గా సాగడం లేదు. అక్కడక్కడా అప్పులు కూడా చేసాడు. గత కొద్ది రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులతో వ్యాపారం చేసి డబ్బు పొడగొట్టుకుని ఇబ్బంది పడ్డారు.తనకు రావలసిన సుమారు కోటి రూపాయల వరకు రావాల్సి ఉంది. తనకు రావాల్సిన డబ్బు సమయానికి రాకపోగా తను తెచ్చిన చొట ఇచ్చిన మాట ప్రకారం చెల్లించలేక పోతున్నానని మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తను ఇచ్చే అప్పు వివరాలు అదేవిధంగా తనకు ఇవ్వాల్సిన వాళ్ళ వివరాలు మొత్తం సూసైడ్ నోట్ లో రాసి మృతికి పాల్పడ్డాడు. మృతుని భార్య ఉమ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని లక్షట్ పేట్ ఎస్సై సతీష్ తెలిపారు.

## జంపన్న వాగులో కొట్టుకుపోయిన ఆటో

**తాళ్లతో ఒడ్డుకు లాగి కాపాడిన స్థానికులు తప్పిన పెను ప్రమాదం.**





**తాడ్వాయి జూలై 17, మన సాక్షి ప్రతినిధి**

ములుగు జిల్లా తాడ్వాయి మండలములో గత రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. చింతల్ క్రాస్ వద్ద ఆటో వేసుకొని పగిడాపూర్ గ్రామానికి చెందిన పొనక వినోద్ ఆయన (స్వగ్రామం) పడిగాపురంలోని ఇంటి నుండి ఆటో లో పస్రా వెళ్ళే క్రమంలో వాగు దాటే ప్రయత్నం చేస్తుండగా ప్రవాహం ఎక్కువ ఉండటంతో ఆటో తో పాటు వ్యక్తి గల్లంతు అయ్యాడు, ఆటోని పట్టుకొని కొంత మేర వాగులో ఒక ఒడ్డుకు చిక్కుకోగా స్థానికులు డ్రైవర్ వినోద్ ని తాడు సహాయంతో బయటకు లాగారు, ఆటో లో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందనీ చెప్పవచ్చు. ఆటోలో విలువైన పత్రాలు, ఆటో ఇంజన్ లకు నీరు పోయి మొత్తం ధ్వంసం (కరాబ్) అయింది. సంఘటన స్థలానికి పస్రా సిఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఎవరు దాటకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎవరు కూడా మాకు తెలియకుండా జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఉన్న గ్రామాల ప్రజలు దాటరాదని సూచించారు.

## వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 17 మనసాక్షి**



మేడ్చల్ జిల్లా జోహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్ లో గల ఆదర్శనగర్ ఫేస్ 2లో మంగళవారం రాత్రి చిన్నారుడి పై వీధి కుక్కలు దాడి. భరత్, లక్ష్మి లు కుమారుడు విహాన్ తీసుకొని వృత్తి కొరకు నెల రోజులుగా మామ గారు ఇంట్లోనే జీవనం సాగిస్తున్నారు. కుమారుడు ఆడుకోవడానికి గేటు బయటికి రాగానే వీధి కుక్కలు దాడికి పాలు పడ్డాయి ఇంతలో తల్లిదండ్రులు చూసి కుక్కలని తరిమేసి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాంధీ ఆసుపత్రిలో వైద్యులు తన వంతు ప్రయత్నం తాను చేసిన విహాన్ తల్లిదండ్రులకు లేకుండా పోయాడు, వీధి కుక్కలని తరిమేయాలని కాలనీవాసులు వారం క్రితం స్థానిక కార్పొరేటర్ కి, కాలనీ ప్రెసిడెంట్ కి, మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనితో వారు వచ్చి చేసామా అన్నట్టుగా వ్యవహరించి వాళ్ళ పని తూతూ మ%ౌతెలిపారు.

## 30 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, జూలై 17 మన సాక్షి**



మండలంలోని కొత్తగూడెం గ్రామం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 30 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై నరేష్ తెలిపారు. వివరాల ప్రకారం మిర్యాలగూడెం వైపు నుండి ఆంధ్ర వైపుకు వెళుతున్న గూడ్స్ వాహనంలో తెల్ల బస్తాలు కలిగి ఉన్నాయి. దానిపైన టార్పాలిన్ కప్పబడి ఉన్నందున అనుమానంతో అట్టి వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా ఆపకుండా పారిపోతుండగా వెంబడించి కొద్ది దూరంలో పట్టుకొని చూడగా అందులో 60 తెల్ల బస్తాలలో 30 క్వింటాల పిడిఎస్ బియ్యం కలిగి ఉన్నాయి. వాహనం డ్రైవర్ ను అందులో గల మరో వ్యక్తిని విచారించగా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారంకు చెందిన పిండి పూలు పర్వతాలు అనే యజమాని పిడిఎస్ బియ్యం లోడ్ చేసి పంపిస్తూ ఆంధ్రాలో నరసింహారావు అను వ్యాపారి వద్ద అన్లోడ్ చేయుటకు పంపిస్తే వెళుతున్నామని తెలిపినారు. ఇట్టి అక్రమ బియ్యం లోడును వాహన డ్రైవర్ కార్తీక్, వాహనంలో ఉన్న మరో వ్యక్తి గోపి, వాహన యజమాని పర్వతాలు, బియ్యం కొనుగోలు చేయు నరసింహారావు అను నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా గాని ప్రభుత్వం రేషన్ షాపులకు సరఫరా చేసే పీడియస్ బియ్యంను అక్రమంగా కలిగి ఉన్నా, వ్యాపారం చేసినా.. కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గత మూడు నెలల కాలంలో 11 కేసులు నమోదు చేసి 330 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు.

## వీది కుక్కల దాడిలో పసిబాలుడి మరణానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 17 మనసాక్షి**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపాలిటీ లో ఏడాదిన్నర విహాన్ అనే పసిబాలుడు పై మంగళవారం రోజు సాయంత్రం వీధి కుక్కలు దాడి చేశాయి. నోట కరుచుకొని సుమారు వెయ్యి గజాల వరకు ఈడ్చికెళ్ళి, తల పై పొర వేంట్రుకలతోసహా ఊడిపోయి, తలలోని మెదడు కొంతబాగం భయటపడి చనిపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు, స్థానిక పాలకవర్గం, అధికారులు నైతిక బాధ్యత వహించాలని జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీలోని అభ్యుదయ రచయిత ఎస్.కె.మీరా, కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఐ.ఎఫ్.టి.యు. శ్రామీక స్పందన షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్ తదితరులు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేడు ఒక పసికందు ప్రాణాలు పోవడానికి కారణ మయ్యారని ఆగ్రహించారు. అక్కడి చికేన్ షాపుల నుండి వెదజల్లే చెత్త వల్ల అపరిశుభ్రత, దుర్ఘందం, వీధి లైట్లు లాంటి కనీస మౌళిక వసతులు కూడ లేకపోవడం వలన కూడ పసి ప్రాణం పోవడానికి మరోకారణంగా వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో
మీరా, మస్తాన్ బీ, శివబాబు, షేక్ షావలి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు

**చింతపల్లి,జూలై 17,మన సాక్షి:**



హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతిగా చెప్పుకునే పండుగ మొహరం ( పీర్ల పండుగ అని ) గ్రామ పెద్దలు పేర్కొనేవారు. చింతపల్లి మండల పరిధిలోని మంగళవారం రాత్రి కిష్టారాయన పల్లి గ్రామంలో ఎంతమంది యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మొహర్రం వేడుకలు నిర్వహించా. ఈ సందర్భంగా ప్రత సంవత్సరం నేర్చుకునే విధంగా ఈ సంవత్సరం కూడా గ్రామంలో పీర్ల సావడి నుండి గ్రామంలోని పలు వీధుల గుండా పీర్లను ఎత్తుకొని వాడవాడలా తిరిగారు. ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు పెద్ద ఎత్తున నిప్పులతో ఏర్పాటు చేసిన అలా ఊం కార్యక్రమంలో కేరింతలు కొడుతూ పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలు గ్రామాల ప్రజలకు, గ్రామంలోని ప్రతి ఒక్కరు కలిసిమెలిసిగా ఉండి పీర్ల పండుగ మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మొహరం పండుగ సందర్భంగా సుదూర ప్రాంతాన్ని చూసి భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వట్టికోటి శ్రవణ్, మిడిదొడ్డి పెద్దయాదయ్య, అయితే గొని యాదయ్య, అయితే గొని కృష్ణయ్య అయితే గాని అశోక్ ఎండి కురుముద్దీన్, ఏమండీ సత్తార్,మస్నా మల్లయ్య, లింగం గ్రామ పెద్దలు. యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు నిర్వహించారు.

## సామూహిక సత్యసాయి వ్రత పూజలు

**మిర్యాలగూడ టౌన్,జూలై 17, మన సాక్షి:**



తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో బుధవారం సామూహిక సాయి సత్య వ్రతములు నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగ సాయి విగ్రహానికి పంచామృత అభిషేకములు జరిపారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా వ్రతములు చేశారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్,ఆలయ కార్యదర్శులు నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్,మట్టయ్య, సోమన్న,జగన్నాధ రావు జానకి రాముడు,రవి నాగన్న,విక్రం, వెంకన్న,విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

## పఠాన్ వారి ఆధ్వర్యంలో భారీగా మొహరం

**ముదిగొండ ( మన సాక్షి)జులై 17:**



మండల పరిధిలోని పెద్ద మండవ గ్రామంలో మొహరం సందర్భంగా పది రోజులు నిత్యంగా పూజలు చేసి అంగరంగ వైభవంగా సంతోషపరిచి పీర్ల లోని హస్సేన్, హుస్సేన్ అంటూ పేర్లతో తలుచుకొని ప్రతిరోజు సంతోషం చేసుకుంటూ ఊరు ప్రజల మొత్తం ఒకటిగా చేసుకునే పండగ ఈ మొహరం పండుగ. కుల ,మత భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా చేసుకుంటూ ఒక్కొక్క ఊరికి ఒక్కొక్క ప్రత్యేకత తో ఈ మొహరం ను జరుపుకుంటారు. 11వ రోజు షాహాదత్ గా భావించి హస్సేన్, హుస్సేన్ ఆ రోజుల్లో కత్తులతో యుద్ధానికి వెళ్లి ప్రాణాలను కోల్పోయిన విషయం అందరికీ తెలిసినదే. అదేవిధంగా ఆ విషయాన్ని భావించి నేడు ఈ విధంగా జరుపుకుంటున్నాం, పెద్ద మండవలోని మొహరం షహదత్ నాడు కత్తులతో సాధనాలు చేస్తారు. ఒక్కొక్క సవారి ని కత్తి మీద వంపి తీస్తారు దీనిని మనం హస్సేన్, హుస్సేన్ తలుచుకుంటూ సాగనింపడం జరుగుతుంది. అదేవిధంగా ఈ కార్యక్రమం పఠాన్ వారి పెద్ద మండవ ఆధ్వర్యంలో, జరపబడినది..

## రైతులు మెళుకువలు పాటించి పంట దిగుబడులు సాధించాలి.

**నేలకొండపల్లి, జూలై 17 మన సాక్షి:**



రైతులు పంట మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని క్రిస్టాల్ కంపెనీ రీజియనల్ మార్కెటింగ్ హెడ్ నరసింహారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రస్తుతం వరి లో రైతులను వేధిస్తున్న కలుపు నివారణ కోసం కొత్తగా వచ్చిన సికోసా ను వాడాలని సూచించారు. కాండం కుళు తెగులు కోరకు మెంటర్, దోమపోటు కు కోల్సార్ మందు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మార్కెటింగ్ ప్రతినిధి పూర్ణజిత్ పుమిక్స్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కె.ప్రశాంత్, రీజనల్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్, రామాంజనేయులు, నేలకొండపల్లి ఏఈవో భవాని, చెరువుమాధారం – మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి . రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో నేడు సంబరాలు

**గజ్వేల్,మర్కుక్,జూలై17,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో తేది 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 3గంటలకు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు.రైతు వేదిక, మర్కుక్ ద్వారా రైతులు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా కార్యక్రమాన్ని వీక్షించొచ్చు. మరియు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుంది.రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు.ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు,బ్యాంకు ప్రతినిధులు,మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు మీడియా సోదరులు ఈ సంబరాల్లో పాల్గొంటారు.కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



### - మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట,జులై 17,మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో పట్టణ%శీ% లోని 10వ వార్డుకు చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్ 50మందితో,సూర్యాపేట మండలం రామ చంద్రాపురం మాజీ సర్పంచ్ మాలి అనంత రెడ్డి 100మంది దామన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా పని చేయాలని సూచించారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని తెలిపారు. త్వరలో రైతు రుణ మాఫీ జరుగుతుందని అపుడు సంబురాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణా రెడ్డి, బీరవోలు రవీందర్ రెడ్డి, కోతి గోపాల్ రెడ్డి,రామస్వామి శ్రీనివాస్ నాయుడు, ఆదిమల్ల కృష్ణ, కనుకు వెంకన్న, కట్టే నరేష్, చేరిన వారిలో జానయ్య, సురేష్, వేణు, సతీష్, నగేష్, శ్రీను, నాగరాజు, నాగయ్య, మహీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పాండురంగ ఆశ్రమంలో ఆషాడ ఉత్సవాలు



**గజ్వేల్,మర్కుక్,జూలై17,మనసాక్షి**

మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు హైదరాబాదు నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.హరే రామ హరే రామ,రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే అంటూ హరి నామ సంకీర్తనలతో ఆశ్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ యజమానులు పూజారులు తెలిపారు.

## న్యాయవాద వృత్తి పవిత్రమైనది.



**నారాయణపేట టౌన్, జూలై 17 మనసాక్షి :-**

సమాజంలో జరిగే అన్యాయన్ని ఎదురించి నీతి నిజాయతితో న్యాయం కొరకు నిరంతరం కృషిచేసే న్యాయవాదవృత్తి ఎంతో పవిత్రమైనదని సీనియర్ న్యాయవాది, నాగురావ్ నామజీ అన్నారు. బుధవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బాలు అభిమానసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి నెత్రుత్వంలో సీనియర్ న్యాయ వాది నాగురావ్ నామజీ తోపాటు అయన తనయుడు ప్రవీణ్ కుమార్ నామజీని వారి స్వగృహంలో శాలువా జ్ఞాపికలతో సత్కారిం చారు. ఈసందర్భంగా బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాయకుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతు న్యాయవాది నాగు రావు నామాజీ కళాకారులకు వెన్నంటి నిలిచి తనవంతుగా చేయూత నందిస్తున్న గొప్ప న్యాయవాది, నాయకుడని అంతర్జాతీయ న్యాయ దినోత్సవం రోజు ఆయనను సన్మానించడం గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, సంగ నర్సింహులు, రామ కృష్ణ కళ్యాణి, యంవి నాగరాజుపాల్గొన్నారు.


## 20న బిజెపి పేట జిల్లా కార్యవర్గ సమావేశం.

**నారాయణపేట టౌన్, జూలై 17 మనసాక్షి :-**

జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం ఈ నెల20 న ఉదయము 10:30 గంటలకు స్థానిక శాసనపల్లి రోడ్డులోని లక్ష్మీ బాంకెట్ హాల్ లో జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అధ్యక్షతన జరుగుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ , నిజామాబాద్ మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ,కే. రతంగ్ పాండురెడ్డి,కొండయ్య హాజరవుతారనీ తెలిపారు. జిల్లాలోని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా పదాధికారులు కార్యవర్గ సభ్యులు జిల్లా అధికార ప్రతినిధులు రాష్ట్రస్థాయి నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కుల మతాలకతీతంగా మొహర్రం

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రతినిధి జులై 17 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణంలో పీర్ల పండుగ వారం రోజులపాటు కొనసాగింది.హిందూ ముస్లిం తేడాలేకుండా అందరూ కలిసికట్టుగా భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకొన్నారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం తెల్ల వారుజామున పట్టణంలోని పీర్లచావిడీ వద్ద పెద్దసంఖ్యలో భక్తులు అలావ్ చుట్టుగా చిందులు తొక్కుతూ అసోయ్‌దూలా అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రందాకా పీర్లను ఎత్తుకొని ఆటలాడారు.పీర్ల పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రివేళ కులమతాలకు అతీతంగా అలవ్ ఆడుతూ సంబురాలు జరుపుకొన్నారు.

## మండల యువజన అధ్యక్ష పదవికి బరిలో మెరుగు ప్రభాస్

**గజ్వేల్,జూలై17,మనసాక్షి**

యువజన కాంగ్రెస్ కొండపాక మండల అధ్యక్ష పదవి బరిలో కొండపాక మండలానికి చెందిన మెరుగు ప్రభాస్ బరిలో నిలిచారు.బుధవారం యువజన కాంగ్రెస్ కొండపాక మండలం నుండి ఆయన ఆన్ లైన్ ద్వారా నామినేషన్ దరఖాస్తు చేశారు.పార్టీ తనను నమ్మి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు.పార్టీకి మరింత సేవలందించేందుకు కొండపాక యువజన అధ్యక్ష పదవికి పోటీలో నిలిచినట్లు తెలపడం జరిగింది.

## చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన



**నేలకొండపల్లి, జూలై 17 మన సాక్షి:**

మండలం లోని పైనంపల్లి ఏటి పై నూతనంగా రూ.6,.50 కోట్ల తో నిర్మించనున్న చెక్ డ్యామ్ కు అవసరమైన స్థలం ను రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. బుధవారం మండలం లోని పైనంపల్లి, రామచంద్రాపురం లో పర్యటించి రైతులను కలిసి ఎక్కడ నిర్మిస్తే బాగుంటందనే అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రాపురంలో ప్రస్తుతం ఉన్న చెక్ డ్యామ్ ను ఎత్తు పెంచేందుకు దాదాపు రూ.9 లక్షలతో ప్రతిపాధనలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ నేలకొండపల్లి, తిరుమలాయపాలెం డీఈఈ లు మన్మధరావు, రమేష్ రెడ్డి, నేలకొండపల్లి ఏఈ టి.నరేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కడియాల నరేష్ –భద్రయ్య, కుక్కల హనుమంతరావు, యడవల్లి సైదులు, పల్లెబోయిన " లకి నారాయణ, నాగరాజు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ రామారావు కు ఉత్తమ అధికారి

**నేలకొండపల్లి, జూలై 17 మన సాక్షి :**



విద్యుత్ విధి నిర్వహణ లో అత్యంత ప్రతిభ చూపి జిల్లా స్థాయి లో ఉత్తమ ఏఈ గా అవార్డు ను అందుకున్నారు. ఎన్పీడీసీఎల్ ప్రకటించిన ర్యాంకులలో నేలకొండపల్లి ఏఈ కె.రామారావు జిల్లా స్థాయి లో ప్రధమ స్థానం దక్కింది. ఆయన ను జిల్లా నోడల్ అధికారి నాగప్రసాద్, ఎస్.ఈ. సురేందర్, డీ.ఈ. చింతమళ్ల నాగేశ్వరరావు లు ఘనంగా సన్మానించారు. మే నెల లో విద్యుత్ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరించారు. వినియోగదారులు ఇచ్చిన సమస్యల పై స్పందించి వెంటనే పరిష్కారం చూపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినందుకు, సమర్ధవంతంగా పని చేసినందుకు సంస్థ జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారి, గా అవార్డు తో అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఏఈ కార్యాలయంలో బుధవారం ఘనంగా –సన్మానించారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ టౌన్,జూలై 17, మన సాక్షి:**



తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని,ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు రైతు రుణమాఫీ

## రైతు వేదికలలో సంబరాలు

## హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ,జూలై 17,మన సాక్షి:**

రైతు రుణమాఫీలో భాగంగా ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పొందిన రైతులతో రైతు వేదికలలో సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బుధవారం అయిన జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించిందని, ఇందులో భాగంగా గురువారం

లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతున్నదని, ఇందుకు సంబంధించి రైతుల వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు రుణమాఫీ పొందిన రైతులు గురువారం మధ్యాహ్నం 2 గంటల

నుండి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత రైతు వేదికల వద్దకు ర్యాలీలు , డప్పుల తో చేరుకుంటారని ,అనంతరం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ పొందిన రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మాట్లాడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకుగాను జిల్లాలోని అన్ని రైతు వేదికల వద్ద అవసరమైన ఎల్ఈడి స్క్రీన్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో సంబంధిత ఎమ్మెల్యేలు పాల్గొంటారని, నల్గొండ అసెంబ్లీకి సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీలు,ఇతర ప్రజాప్రతినిధులు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సంబరాలకు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు రైతులు ర్యాలీగా ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ కి చేరుకుంటారని ,అనంతరం సాయంత్రము 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కొద్దిమంది రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడానున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా లోని అన్ని రైతు వేదికల తో పాటు, ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో

సైతం తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. ప్రతి మండలం నుండి సుమారు 200 మంది రైతులు రైతు వేదికల వద్ద సంబరాలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,మండలాల వ్యవసాయ అధికారులు ఈ టెలి కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక మొహరం

**పెన్ పహాడ్,జూలై 17, మన సాక్షి:**

మండల పరిధిలో మొహరం సందర్భంగా అనంతారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ పెన్ పహాడ్ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో హిందువులు ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న కుల,మతాల ఐకమత్యమే తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం ఈ సందర్భంగా అసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ పాటల మధ్య పీర్లను గ్రామంలోని పూరవీధులలో ఊరేగింపు నిర్వహించారు. రాచరిక వ్యవస్థ పునరుద్ధనంగా భావించిన మహమ్మద్ ప్రవక్త మనుమడు హజరత్ ఇమామ్ హుస్సేన్ ప్రజలను చైతన్య వంతులను చేసి ప్రకటించడానికి సిద్ధపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముజావర్ సోను, లతీఫ్, చాందు మైబెల్లి, షఫీ సాజిద్, సైదులు, బాజీ,సొందు, సలీం సమీర్, యూసఫ్ ఆసిఫ్ జానీ బాబు జాన్ బి, రేష్మ,మై బా,బేగం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మోకిల రైతు వేదిక వద్ద సంబరాలు

**శంకర్‌పల్లి: జూలై 17: (మన సాక్షి):**

రైతు రుణమాఫీని మొత్తం మూడు విడతల్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ ' నేడు సా.4 గంటలకు రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలకు నిధులు విడుదల చేస్తాం, రూ.7వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని సీఎం పేర్కొన్నారని తెలిపారు. ఈ నెలాఖరులోగా రూ. లక్షన్నర వరకు, ఆగస్టులో రూ.2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తాం. ఆగస్టు పూర్తయ్యేలోగా 3 విడతల్లో రుణమాఫీ పూర్తవుతుందని సీఎం వెల్లడించారని ఎంపీడీవో తెలిపారు పేర్కొన్నారు. నేడు సాయంత్రం లోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయని వెల్లడించారు. మోకిల రైతు వేదికలో మధ్యాహ్నం మూడు గంటలకు లబ్ధిదారులతో పంట రుణమాఫీ సంబరాలు ఉంటాయన్నారు.

# భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు

## ఘనంగా పీర్ల నిమజ్జనం



**అందోలు, జూలై17,మనసాక్షి:**

అందోలు మండల వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా ముస్లీంలు, హిందువులు మొహర్రం వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పీర్ల చావిడి దగ్గర కొలువుదీరిన పీర్లను భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి మసీదుల వద్ద చిన్నలు, పెద్దలు దూల ఆడుతూ ఆలయ్‌బలయ్ పాటలతో తెల్లవారు జాము వారకు ఆడిపాడారు. పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళ భక్తులు పెద్ద ఎత్తున ఓడిబియ్యం, ఊదు, కుడకలు పీర్ల వద్దపోసి మొక్కలు చెల్లించుకున్నారు. తెల్లవారుజామున పీర్లను సవారీతోఊరేగింపుగా మసీదు వద్దకు తీసుకువచ్చారు. అనంతరం రణంలో తీసుకువచ్చి హస్సన్, హుస్సేన్ పీర్ల సవారీ చేశారు. సాయంత్రం పీర్లను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి ఊర్ల చివరన రాత్రి వరకు ఆడిపారు. యువకులు పెద్ద ఎత్తున పీర్లను ఎత్తుకునేందుకు ఉత్సాహం చూపారు. పీర్లను ఎత్తుకొని డప్పుచప్పుల్లతో స్టెప్పులు వేశారు. మహిళలు కూడా ఆశన్న, ఊశన్న పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడారు. అనంతరం పీర్లను పురవీధుల గుండా ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు పీర్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక మొహరం అన్నారు.హజ్రత్ ఇమామ్‌హుస్సేన్ బలిదానానికి మొహరం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ పవిత్ర సంతాప దినాలు మత సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బాలయ్య, నాయకులు మహిపాల్, ఆర్. అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పైనాంపల్లిలోని భారీగా మొహరం సంబరాలు

**నేలకొండపల్లి, జులై 17 మన సాక్షి :**



నేలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో గ్రామంలో మొహరం సందర్భంగా పది రోజులు నిత్యంగా పూజలు చేసి అంగరంగ వైభవంగా సంతోషపరిచి పీర్ల లోని హస్సేన్, హుస్సేన్ అంటూ పేర్లతో తలుచుకొని ప్రతిరోజు సంతోషం చేసుకుంటూ ఊరు ప్రజల మొత్తం ఒకటిగా చేసుకునే పండగ ఈ మొహరం పండుగ. కుల ,మత భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా చేసుకుంటూ ఒక్కొక్క ఊరికి ఒక్కొక్క ప్రత్యేకత తో ఈ మొహరం ను జరుపుకుంటారు. 11వ రోజు షాహాదత్ గా భావించి హస్సేన్, హుస్సేన్ ఆ రోజుల్లో కత్తులతో యుద్ధానికి వెళ్లి ప్రాణాలను కోల్పోయిన విషయం అందరికీ తెలిసినదే. అదేవిధంగా ఆ విషయాన్ని భావించి నేడు ఈ విధంగా జరుపుకుంటున్నాం, ఈ పండుగను స్వయంకృషితో హస్సేన్, హుస్సేన్ అని తలుచుకుంటూ సాగనింపడం జరుగుతుంది. అదేవిధంగా ఈ ఈ కార్యక్రమంలో షేక్.బోదులు సాహెబ్,బండీపాలెం సైదులు,కబిర్ దాస్,బాబు,చల్లగుండ్ల వెంకట్రాములు, సైదులు,పుల్లా సాహెబ్, షేక్.మస్తాన్,ఉప్పర్ బాబు, ఖాసీం,చంద్ పాషా,పాషా, హుస్సేన్,కరీం, యాకుబ్,ఉర్థండ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ఏకకాలంలో వెంటనే అమలు చేయాలి...

## కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్ రెడ్డి

**గజ్వేల్,జూలై17,మనసాక్షి**



కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే అధికారంలోకి రావడానికి రైతుల మీద కపట ప్రేమ చూపిస్తూ కన్నీరు కారుస్తూ ప్రమాణాలు చేస్తూ రైతులతో ఓట్లు వేయించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం రైతు రుణమాఫీ పైనే చేస్తానని బూటకపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు కావస్తా ఉన్న ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేసిన పరిస్థితి లేదన్నారు.ఎద్దు ఏడ్చిన ఎవ్వం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల మీద కపట ప్రేమ చూపిస్తూ గత ప్రభుత్వం ఏదైతే ఉందో కేసిఆర్ వివరించినటువంటి తీరు ఏ విధంగా ఉందో,ఆయన అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని కోదండం శ్రీనివాస్ రెడ్డి వాపోయారు. ఆగస్టులో చేస్తానటువంటి రుణమాఫీ కి మళ్ళీ షరతులు పెడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే మాఫీ అని,షరతులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరి కూడా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంతవరకు తెల్ల రేషన్ కార్డు ఇచ్చినటువంటి చరిత్ర లేదన్నారు.మరి ఏ విధంగా రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం పెడుతున్నారని వాపోయారు.రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బందారు మహేష్,సిల్వర్ జనార్ధన్, పంజాల వెంకటేష్,కుమార్ గౌడ్,వడ్డేపల్లి ప్రసాద్,నాయిని సందీప్,వెంకటరెడ్డి,స్వామి, నవీన్,ఆనంద్,సాయిగౌడ్, సాయి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రిలో తొలి ఏకాదశి పూజలు

**- ప్రత్యేక అలంకరణలో లక్ష్మి చెన్నకేశవ స్వామి**

**సూర్యాపేట రూరల్,జులై 17,మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరంలో తొలి పండగ ప్రారంభం సందర్భంగా ఆలయంలో ఉన్నటువంటి దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించి తదుపరి ప్రత్యేక అలంకారణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రఘువరన్ ఆచార్యులు మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినం నాడు ప్రాతకాలమే తలస్నానం ఆచరించి తదుపరి ఆలయ దర్శనం చేసుకోవాలని ముఖ్యంగా విష్ణుమూర్తిని లక్ష్మీదేవి ఆరాధించాలని తద్వారా సకల ఇష్ట కామ్యార్థసిద్ధి కలుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి మరియు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రమాణ స్వీకారం మహోత్సవం



**మిర్యాలగూడ టౌన్,జూలై 17, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణం విఘ్నేశ్వర ఎస్టేట్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తరుణ, భాస్కర, చైతన్య జన సేవా సంఘం దివ్యాంగ మరియు వనిత డైమండ్ క్లబ్ ల ప్రమాణ స్వీకారం లు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఎంజేఎఫ్ లయన్ మోహన్ రావు తీగల, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా పిఎంజెఎఫ్ లయన్ కె.వి ప్రసాద్ (డిస్టిక్ వైస్ గవర్నర్), గెస్ట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పీఎంజేఎఫ్ లయన్ కె ఎన్ ప్రసాద్(ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) పిఎంజెఎఫ్ లయన్ శివశంకర్ రావు సింహాద్రి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ పీఎంజేఎఫ్ లయన్ మురళీధర్ రెడ్డి తుమ్మలూరి డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ లు హాజరై నాలుగు క్లబ్ ల ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట ఇన్స్టాలేషన్ చైర్ పర్సన్ గా ఎంజెఎఫ్ లయన్ మురహరి ఏచూరి, ఇన్స్టాలేషన్ కో చైర్ పర్సన్ గా ఎంజెఎఫ్ లయన్ భాగ్యలక్ష్మి ఏచూరి ముఖ్య అతిథులను స్టేజి మీదకు ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం నాలుగు క్లబ్బుల నూతన సభ్యులను స్టేజీ వద్దకు ఆహ్వానించి లయన్స్ క్లబ్ లో నూతన సభ్యుల బాధ్యతల గురించి వివరించి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపించడం

జరిగింది. అనంతరం నాలుగు క్లబ్బుల డైరెక్టర్ల అంగీకారంతో క్లబ్ పిఎస్ టిల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ తరుణ ప్రెసిడెంట్ క్యామ వెంకటేశం, సెక్రటరీ సామ శ్రీనివాస్, ట్రెజరర్ పి సురేందర్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ భాస్కర క్లబ్ నుండి ప్రెసిడెంట్ కె.రామ్ రెడ్డి, సెక్రటరీ బి. ఆనంద్ కుమార్, ట్రెజరర్ పింకి శర్మ, సిజెఎస్ఎస్ దివ్యాంగ ప్రెసిడెంట్ సింగు రాంబాబు, సెక్రెటరీ గట్టు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శంకర్ రెడ్డి,వనిత డైమండ్ ప్రెసిడెంట్ మాశెట్టి గీత సెక్రెటరీ, ఉప్పల సవిత, ట్రెజరర్ టి.సుజాత ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్వీస్ ప్రోగ్రాం లో భాగంగా పేద మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గాలను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీఎంజేఎఫ్ లయన్ సతీష్ కుమార్,

కోడె జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ ప్రభాకర్ రెడ్డి చల్లా, జోన్ చైర్ పర్సన్ ఎం జె ఎఫ్ లయన్ శ్రీనివాస్ మాశెట్టి డైమండ్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ సుందరి నాగయ్య, సాదినేని శ్రీనివాస్ రావు, బిక్కుమల్ల కిరణ్ కుమార్, కోల సైదులు, మాశెట్టి దివ్యశ్రీ, సామ సంతోషి, ముత్త మానస, కర్నాటి రమేష్, యనగండ్ల లింగయ్య, డాక్టర్ రాజు, బి. యం. నాయుడు, కోల జయ, చందోలు వెంకటరమణ, మందాలపు బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

**పెన్ పహాడ్,జులై 17,మన సాక్షి:**



నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూర్యాపేట డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్ అన్నారు. పెన్ పహాడ్ మండలం సింగిరెడ్డి పాలెం గ్రామంలో ఆయిల్ పామ్ మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా రౌతు దీపా కుమారి వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్,క్షేత్ర సహాయకులు లక్ష్మీనారాయణ, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మల్లేష్, అనిల్ తదితరులు రైతులు పాల్గొన్నారు

# సూర్యాపేట పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తా

## పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట,జులై 17,మన సాక్షి:**

సూర్యాపేటలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆరెగూడెం , దాస్ తండా కు చెందిన వివిధ పార్టీల నాయకులు పులగం వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతల్లో భాగంగానే చేరికల్ని స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్దే గెలుపు ఖాయమని అన్నారు. ఇంజనీర్ల బృందంతో ఇప్పటికే సూర్యాపేట అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేట అభివృద్ధికి 61 కోట్లు ఎస్టిమేషన్ రూపొందించామన్నారు. అంతేకాకుండా పిల్లలమర్రి మూసి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక కేంద్రాలుగా మారుస్తానని తెలిపారు. టిఆర్ఎస్ మునిగిపోయిన పడవ, కాలేశ్వరం మాదిరిగా కుంగిపోయిందని ఇప్పుడు అప్పుడు కొట్టుకపోవడం ఖాయమన్నారు . సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నానని వివరించారు. సూర్యాపేటలో మూడు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం దాంట్లో భాగంగానే రెండు లక్షల రుణమాఫీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న నాయకులు గోపాల్ రెడ్డి ,స్వామి నాయుడు, వల్లాస్ దేవేందర్, ఫా, పిల్లల రమేష్ నాయుడు, భైరబోయిన శ్రీనివాస్, నేరెళ్ల మధు లింగ నాయక్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో సత్య నారాయణ స్వామి వ్రతాలు



**మిర్యాలగూడ టౌన్,జూలై 17, మన సాక్షి:**

తొలి ఏకాదశి ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని హనుమాన్ పేట సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలా పాపారావు, పెండ్యాల పద్మ, గంధం సైదులు, ఆలయ పూజారి గోవింద్ పాండే, సీతమ్మ, గిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గంజాయి,డ్రగ్స్ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు

## డీఎస్పీ శివరాం రెడ్డి





**నల్గొండ,జూలై 17,మన సాక్షి:**

జిల్లాలో అక్రమంగా గంజాయి డ్రగ్స్ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు.అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో వివరాలు వెల్లడించారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.అందులో బాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో బాగంగా ఈనెల 16న విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి పైన కారులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శాలిగౌరారం సీఐ కే కొండల్ రెడ్డి, కేతేపల్లి యస్. ఐ శివతేజ వారి సిబ్బంది జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ రమేశ్ బాబు, ఎస్ఐ లు మహేందర్, మహేశ్ వారి సిబ్బంది యుక్తంగా కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేయడం జరిగిందన్నారు.ఉదయం అందాజ 10.00 గంటల సమయంలో సూర్యాపేట వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళు రోడ్డులో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర నికి చెందిన ఒక కారు అనుమానాస్పద స్థితిలో వస్తుండగా పట్టుబడి చేసి వాహనాన్ని తనికి చేయగా ఇద్దరు మగ వ్యక్తులు ఒక ఆడ మనిషిని పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన కారులో 74 కేజీల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌతమ్ బుద్ నగరానికి చెందిన కారు డ్రైవర్ అశోక్ కుమార్, గంగ మందిర్ దగ్గర, హర్తల, సొనకపూర్, పిలి కోఠి, మొరదాబాద్ కు చెందిన దీప్ కుమార్, లక్ష్మీ నగర్, మండవళి నంబర్ -3, ఢిల్లీ కి చెందిన సుష్మా రాయ్ లు, కుసువలి మొరదాబాద్ కు చెందిన ప్రేమ్ సింగ్ ఉత్తర్వుల ప్రకారం ఉత్తర ప్రదేశ్, మొరదాబాద్ నుండి ప్రేమ్ సింగ్ కు చెందిన కారు లో ఒడిస్సా లోని కలిమెల, మల్కాన్ గిరి వెళ్ళి అక్కడ సుశాంత్ వద్ద నుండి (89) ప్యాకెట్లు లలో గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిపారు.గంజాయిని రవాణ చేసినందుకు ఒకొక్కరికి 20,000/- రూ.,లు చొప్పున ప్రేమ్ సింగ్ ఇచ్చేవాడని ఇట్టి గంజాయి విలువ సుమారు రూ. 18,45,625 విలువ ఉంటుందన్నారు.ఇట్టి గంజాయిని పట్టుబడి చేసి, నెరస్థులను అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుడు వేముల నరేష్ కు అంతిమ వీడ్కోలు



**శాలిగౌరారం,జులై 17,మన సాక్షి :**

తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు వేముల నరేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా నిమ్స్ ఆస్పత్రిలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం తెల్లవారుజామున నరేష్ భౌతిక ఖాయనికి నివాళీలు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం వేముల నరేష్ స్వగ్రామమైన ఊటుకూరు గ్రామంలో ఆయన భౌతిక కాయానికి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్ , యానాల పాపిరెడ్డి,మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి,జీడీ భిక్షం,అన్నెబొయిన సుధాకర్, అయితగోని వెంకన్న గౌడ్, వేముల అందీప్, వేముల గోపీనాథ్ ,మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్ పలువురు నివాళులు అర్పించారు. వేముల పుష్ప ఆధ్వర్యంలో కళాకారులతో పెద్ద ఎత్తున అంతిమయాత్ర నిర్వహించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కళాకారులు గిద్దె రామ నర్సయ్య,పెరాల యాదగిరి, వసంత, భిక్షపతి , పల్స నిర్మల, సాయి, ధనశేఖర్, ఎర్ర అనుదీప్ , వేణు,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



**నల్లగొండ, జులై 17,మన సాక్షి:**

పట్టణంలోని ఆలయాలలో తొలి ఏకాదశి సందడి నెలకొంది. వేకువజాము నుండే భక్తులు శివాలయాలకు బారులు తీరి శివయ్యను దర్శనం చేసుకొని పంచామృతాభిషేకాలు అష్టోత్తరాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛాయా సోమేశ్వరాలయం.పచ్చల సోమేశ్వర ఆలయం, ఉమా మహేశ్వర ఆలయం, రామకోటిస్తూప దేవాలయం,తులసి నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం, లతోపాటు అనేక ఆలయాలలో తొలి ఏకాదశి పూజలకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .మహిళా భక్తులు ఏకాదశి సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టి శివయ్యను నామస్మరణ చేస్తూ భజనలు సంకీర్తనలు చేశారు. అయా కార్యక్రమాలలో పట్టణ ప్రముఖులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆర్ఎంపిల పాలాభిషేకం




**సూర్యాపేట,జులై 17,మన సాక్షి:**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షనీయమని ఆర్.ఎం.పి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహా పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపీలకు పీఎంపీలకు ఉచిత శిక్షణ ఇవ్వడం తో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు. మార్ముల ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు పీఎంపీలు ఎన్నలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను పీఎంపీలను ఆదుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఎంపీలు పీఎంపీలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేలా కార్యచరణ రూపొందించాలని వేడుకున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీలను పీఎంపీలను గుర్తించి అభివృద్ధికి సహకరించారని తిరిగి మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వమే ఆర్ఎంపీలను గుర్తించిందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్.కె రెహమతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగ్ దేగౌడ్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రిపోతుల లక్ష్మణ్ గౌడ్,మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి, సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్.కె నాగుల్ మీరా కోదాడ డివిజన్ కన్వీనర్ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షుడు భువనగిరి లక్ష్మణ్ నాయుడు హుజుర్నగర్ డివిజన్ కన్వీనర్ మరికంటి శ్రీనివాస్ వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

## - ప్రాంతీయ ఉద్యాన అధికారి విద్యాసాగర్



**శాలిగౌరారం,జులై 17,మన సాక్షి:**

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని నకిరేకల్ డివిజన్ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ అన్నారు. శాలిగౌరారం మండలం లింగోటం గ్రామంలో ఆయిల్ పామ్ మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా దేశబోయిన సురేష్ వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయుతిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్,క్షేత్ర సహాయకులు కట్టగూరి రాము తో పాటు పలువురు రైతులు పాలుగోన్నారు.

# ముగిసిన మొహరం వేడుకలు

## - పురవీధుల్లో ఊరేగించిన గంధపు పీర్లు బాబయ్యలు



**రామసముద్రం,జులై 17,మన సాక్షి :**

రామసముద్రం మండలం లో ని తిరుమలరెడ్డిపల్లె, దిగువపేట, ఆర్ నడింపల్లె, ఎగువపేట లలో గత పది రోజులుగా జరుగుతున్న మొహరం వేడుకలు బుధవారం ముగిసాయి.బుధవారం వేకువ జామున హస్సేన్ హుస్సేన్ బాబయ్యలకు గంధపు పీర్ల కు హిందూ ముస్లిం సోదరులు మహిళలు భక్తి శ్రద్ధలతో పానకం కుండలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి ఏడాది జులై ఆగస్ట్ నెలలో మొహరం వేడుకలు కొన్ని వందల సంవత్సరాలుగా ఆనవాయితీగ జరుపుకునే పండుగ ఈ మొహరం కులమతాల అతీతంగా జరుపుకునే పండుగ. మంగళవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.తిరుమలరెడ్డి పల్లె, ఆర్ నడింపల్లె గ్రామ పెద్దలు యువకులు పలు నాటకాలు నిర్వహించి హెూరేంతించారు. మండలం లోని తిరుమలరెడ్డిపల్లె, ఆర్ నడింపల్లె గ్రామాల నుండి గంధపు పీర్లు బాబయ్యలు మండల కేంద్రానికి మేళ తాలాలతో బయలుదేరారు,మండలకేంద్రం లో పురవీదుల్లో నాలుగు బాబయ్యలు బజారు వీదులు గుండా దిగువ పేట లో ఉన్న మైదానం వరకు వెళ్లి ఘనంగామీలాకత్ నిర్వహించారు.ఈవేడుకలు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంవత్సరానికి ఒక్కసారి నలుగురు అన్నదమ్ములు కలిసే ప్రదేశాన్ని చూసి భక్తులు పరవశించి పోయారు.ఈ వేడుకల్లో తిరుమలరెడ్డిపల్లె గ్రామం లోగ్రామ పెద్ద లు గ్రామ స్తులు మొదటి పూజ గా రెడ్డి వారి వంశీయులు పూజలు చేసిన తరువాత చింత కుంట ఫ్యామిలీ సందూరి వంశీస్తులు పూజలు నిర్వహించిన తరువాత గ్రామపెద్ద లు

గ్రామస్తులు సింగనమల సి ఐ శ్రీధర్ ఫ్యామిలీ, వి వి రాజు ఫ్యామిలీ, ఆవణి విజయ్ కుమార్ గంధపు పీర్లకు బాబయ్యలకు చెక్కర సదివింపులు ఇచ్చి మొక్కులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో జరిగిన మొహరం వేడుకల్లో పాల్గొన్నారు.మొహరం వేడుకలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది నిర్వహించారు.

# శ్రీ లక్ష్మిజనార్ధన స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు

**రామసముద్రం జులై 17,మన సాక్షి:**



మండల కేంద్రంలోని లక్ష్మిజనార్ధన ఆలయంలో ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి తొలి ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి స్వామి వారికి పలురకాల పుష్పలతో అలంకరణ అభిషేకాలు అర్చన నలు చేసి భక్తులకు దర్శనబాగ్యం కల్పించారు . ఆలయఅర్చకులు కులశేఖర్ బటర్ మాట్లాడుతూ హిందువుల తొలిపండుగ తొలిఏకాదశి, ఈ పర్వదినంతోనే పండుగలు మొదలవు తాయన్నారు. వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలు వస్తాయని, ఒక ఏడాదిలో 24ఏకాదశులు వస్తాయని, వీటిలో ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా పిలుస్తారన్నారు. శ్రీమహా విష్ణు వు క్షేరసాగరంలో శేష తల పై నాలుగు నెలలు పాటు శయనిస్తాడని, అక్టోబర్ లేదా నవంబర్ నెలలో వచ్చే ప్రభోధినీ ఏకాదశి రోజున స్వామి మేల్కొంటారన్నారు. ఆలయంలో భగవ ద్గీత పారాయణం చేశారు.స్వామి దర్శనం కల్పించి భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే చెంబకూరు గ్రామంలోవెలిసిన గట్టు వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో, బ్రాహ్మణ వీధిలోని కోదండ రామ స్వామి ఆలయంలో తొలిఏకాదశి పూజలువైభవంగా నిర్వహించారు.

# గురు పౌర్ణమి రోజు యానగుందికు ప్రత్యేక బస్సులు నడపాలి .



**నారాయణపేట టౌన్, జూలై 17 మనసాక్షి :-**


ఆషాడ శుద్ధ గురుపౌర్ణిమ పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ వీరాధర్మజ మాణికేశ్వరి మాత 91వ జన్మదిన సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆదివారం యానగుంది సూర్య నంది క్షేత్రం కు ప్రత్యేక స్పెషల్ బస్సులను నడపాలని సూర్య నంది క్షేత్రం కార్యదర్శి శివయ్య స్వామి సంబంధిత ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ సందర్భంగా నారాయణపేట ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు వాల్వేకర్ నికేతన, దశరథ, దూస సీతారాములు బుధవారం ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి సుధా కు వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా నారాయణపేట ఆశ్రమంలో గురు పౌర్ణమి రోజు అమ్మవారి పూజా కార్యక్రమాలు , డోలారోహణ కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.





# డార్లింగ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

సనిమా విజయం సాధించాలన్న నానిప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిథిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'డార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్ లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పుకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్ లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్ గా ఈ ఈవెంట్ కి వచ్చాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పుడు చిరంజీవి గారిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ.

# 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో..



నరేష్, అమృత అయ్యర్ జంటగా నటించిన 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో...' అనే పాట చరణాలు విడుదల చేశారు. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి రాజేష్ దండా, బాలాజీ గుప్తలు నిర్మాతలు. నరేష్ కెరీర్ లో ఈ 'బచ్చలమల్లి' సినిమా ఒక మంచి సినిమా అవుతుందని ఆ చిత్ర నిర్వాహకులు అనుకుంటున్నారు. ఈమధ్యనే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, ఈ సినిమాలో నరేష్ పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో వున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, ఈ పాటని శ్రీమణి రచించగా, గౌర హరి, సింధూరి విశాల్ పాడారు



# ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం 'క' టీజర్

కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం మూడు గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్ గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.




# పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ ఎవరితోనో?

పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒకవైపు అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తూనే, మరోవైపు ఆ తర్వాత సినిమా కోసం కథా చర్చలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప 2' తర్వాత అందుకు దీటైన కథల్నే ఎంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. ఇటీవలే మరో దర్శకుడు కలిసి అల్లు అర్జున్‌కి కథ వినిపించినట్టు తెలుస్తోంది. ఆయనే 'జైలర్' ఫేమ్... నెల్సన్. మరి ఈ కలయికలో సినిమా ఉంటుందా? అది 'పుష్ప 2' తర్వాతే ఉండొచ్చా? అనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేసినట్టు సమాచారం. మరి అల్లు అర్జున్ ఎవరి కథవైపు మొగ్గు చూపుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు



హైదరాబాద్: హీరో రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావలసిందిగా తాఖీదులిచ్చారు. ఈనెల 18 లోపు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. బీఎన్‌ఎస్ఎస్ 45 కింద రాజ్ తరుణ్‌కు నోటీసులు జారీ చేశారు. హీరో రాజ్‌తరుణ్, తాను పదకొండేండ్లుగా ప్రేమించు కుంటున్నామని, అనేకసార్లు శారీరకంగా కలిశామని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వదిలించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఓ హీరోయిన్‌తో ప్రేమాయణం నడుపుతూ, తనను మోసం చేయాలని చూస్తున్నాడని వాపోయింది. రాజ్‌తరుణ్‌ను వదిలేయాలని లేకపోతే తనను చంపేస్తానంటూ, అతడి సోదరుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతు న్నాడని వెల్లడించింది. గతంలో డ్రగ్స్ కేసులో తనను ఇరికించారని, రాజ్‌తరుణ్ కోసం తాను 45 రోజులపాటు జైలులో ఉన్నానని తెలిపింది. రాజ్‌తరుణ్ విచ్చలవిడిగా డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మాయిలతో పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారంటూ 4 పేజీల ఫిర్యాదును నార్సింగి పోలీసులకు అందజేసింది.

దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఏ 1 గా రాజ్ తరుణ్, ఏ2 గా మాల్వి మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రాన్ని చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఐపీసీ 420, 493, 506 సెక్షన్ల కింద ముగ్గురిపైనా కేసు నమోదు అయ్యింది. ఈ నెల 13న లావణ్య ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.



# డబుల్ ఇస్మార్ట్.. మార్ ముంతా చోడ్ చింతా..

ఉస్తాద్ రామ్ పోతినేని మరియు డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కలయికలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' అప్పట్లో ఏ స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక సినిమా మ్యూజికల్ గా కూడా హిట్ అయిన సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు మళ్ళీ అదే కాంబినేషన్‌లో వస్తున్న డబుల్ ఇస్మార్ట్' కూడా అదే రీతిలో హిట్ అవుతుందని అనిపిస్తోంది. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రం విడుదలకు ముందే పాటలు చార్ట్ బస్టర్లుగా నిలుస్తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్'లోని మొదటి సింగిల్ 'స్టెప్పా మార్' విడుదలైనప్పుడు సాలిడ్ రెస్పాన్స్ పొందింది. తాజాగా, ఈ చిత్రంలోని రెండవ సింగిల్ 'మార్ ముంతా చోడ్ చింతా' విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటకు హైదరాబాదీ స్లాంగ్ చక్కగా ఉపయోగించారు. ఈ దేశీ పార్టీ నెంబర్‌కు మనీ శర్మ సరికొత్త నేటివ్ ఫోక్ ఫ్లేవర్ ఇచ్చారు.పాటలోని బీట్‌లు చాలా ఎనర్జెటిక్‌గా ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ సీపన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు గానం అంధించగా, వారి వాయిస్‌లు పాట ఎనర్జీకి అద్భుతంగా సరిపోయాయి. రామ్ పోతినేని ఎనర్జీ మరొక లెవెల్‌లో ఉంది. అతని డాన్స్‌లు చూస్తుంటే విజిల్స్ వేసేలా ఉంది. ఈసారి మరింత హై వోల్టేజ్ వైబ్ ఇవ్వనున్నట్లు అర్థమవుతుంది.ఇక కవ్యా థాపర్ రామ్‌తో కలిసి చిందులు వేసిన విధానం పాటకు గ్లామర్ ను తెచ్చాయి. ఈ పాట చక్కగా సెట్‌లపై చిత్తురించారు. ఈ పాట మాస్ పార్టీలలో ప్రధాన ఎంపికగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. పూరి జగన్నాథ్ మరియు ఛార్మీ కౌర్ నిర్మాణంలో పూరి కనెక్ట్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. కవ్యా థాపర్ రామ్ కు జోడీగా నటిస్తున్నారు.శ్యామ్ కె నాయుడు మరియు జియానీ జియానెల్లి సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్ లో ఆగస్టు 15 న విడుదల కానుంది. 'డబుల్ ఇస్మార్ట్'లో రామ్, కవ్యా థాపర్, సంజయ్ దత్ వంటి ప్రముఖులు నటిస్తుండటంతో ఈ సినిమా పట్ల భారీ అంచనాలు ఉన్నాయి. 'మార్ ముంతా చోడ్ చింతా' పాటతో ఈ అంచనాలు మరింత పెరిగాయి. మరి సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను అందుకుంటుందో చూడాలి.

# సుదీప్ మ్యాక్స్ టీజర్ విడుదల

కన్నడ నటుడు కిచ్చా సుదీప్ నటించిన 'మ్యాక్స్' సినిమా నుండి టీజర్ విడుదలైంది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. సుదీప్ రెండు కత్తులను పట్టుకొని తనపైకి వచ్చిన వాళ్ళని నరకడానికి వెళుతూ ఉండటాన్ని ఎలివేట్ చేస్తూ చూపించారు. తెలుగు నటుడు సునీల్, వరలక్ష్మి శరత్ కుమార్ లు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్టుగా ఈ టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇదొక యాక్షన్ నేపథ్యంలో వచ్చే సినిమాగా అర్థం అవుతోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.